ధ్యానయోగి అయి ఉండాలి ! అఖండమైన జ్ఞానయోగి అయి ఉండాలి ! అప్పుడు అన్నీ సంకల్పాలే ఉంటాయి ! అప్పుడు పరస్పరం విరుద్ధాలైన సంకల్పాలే లేవు !

కానీ ఎక్కడైతే ధ్యానం , జ్ఞానం , ఆధ్యాత్మికత అన్నవి ఐక్యమవుతాయో , ఐక్యమై ఉన్నాయో ... అక్కడ ఏక సంకల్పం , ఏక దిశ ఉండవలె ! దీనినే " సంకల్ప శుద్ధి " అంటాం ! " సంకల్ప శుద్ధి " ద్వారానే " సంకల్ప సిద్ధి " ! చూశారా !

ఉదాహరణకు , నా పేరు సుభాష్ పత్రి . నేను ఏ సంకల్పం పెట్టుకున్నాను ? " ఈ ఆంధ్రరాష్ట్రం " ధ్యానాంధ్రప్రదేశ్ " కావలె 2004 కల్లా ! " ... " ఈ భారత దేశం " ధ్యాన భారతం " కావలె 2008 కల్లా!" .... ఈ జగత్తు " ధ్యాన జగత్తు కావలె 2012 కల్లా ! "

నాకు నా పెళ్ళాం ఏమైనా ఫర్వాలేదు . నా కూతుళ్ళు , ఇద్దరూ చచ్చిపోయినా ఫర్వాలేదు ! ఈ రికార్డింగ్ చేస్తున్న ' సంజయ్ ' ఏమైనా ఫర్వాలేదు . ఒక సంజయ్ పోతే ఇంకో పదిమంది సంజయ్‌లు వస్తారు . ఎవరేమైనా కానీ , నా యొక్క లక్ష్యం మీదే నాకు దృష్టి . ఇంకోటేదీ నాకు అనదు ! అంటే " ఇంకేదైనా ఫర్వాలేదు ; నాకు ఇదొక్కటే కావాలి " అన్నప్పుడు చూశారా .... అదే అవుతుంది ; దీనినే " సంకల్ప శుద్ధి " అంటాం !

## " సంకల్ప శుద్ధి "

ప్రతి మనిషీ కూడానూ తన లక్ష్యాలను తాను నెరవేర్చుకోవాలంటే " సంకల్పశుద్ధి " - " ఏక సంకల్పం" అన్నది తప్పనిసరి కదా ! " జీవితం ఒక్కటే " అనుకున్నప్పుడు వాడికి అన్నీ కావాలి . మరి దానితో పరస్పరం విరుద్ధాలైన అనేక సంకల్పాలతో ఏదీ చేయకుండా నిశ్చేష్టుడై ఉంటాడు

## " ఒక్కొక్క కళ , ఒక్కొక్క విద్య "

మై డియర్ ఫ్రెండ్స్ ! అందరం సకలకళాకోవిదులం కావలె ! సకల విద్యా పారంగతులం కావలె ! ఒక్కొక్క జీవితం ఒక్కొక్క కళకూ, ఒక్కొక్క విద్యకూ అంకితం . మానవ జీవిత పరంపర అన్నది సకల విద్యా పారంగతులు కావడం కోసం ! సకల కళా కోవిదులు కావడం కోసం ! ప్రతి ఎంచుకున్న జీవితం కూడానూ సఫలీకృతం కావలె ! దానికి సంకల్పశుద్ధి ఉండవలె ! సంకల్పశుద్ధి ఉంటేనే సంకల్పశక్తి వస్తుంది ! సంకల్పశక్తి ఉంటేనే సంకల్పసిద్ధి అవుతుంది ! మై డియర్ ఫ్రెండ్స్ ! మై డియర్ మాస్టర్స్ ! మై డియర్ గాడ్స్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ !

చిన్నప్పటి నుంచే పిల్లలకు సంకల్పశక్తినీ , సంకల్పశుద్ధినీ , సంకల్పసిద్ధినీ ... ఈ సంకల్ప శాస్త్రాన్ని ... బోధించవలె ! ఈ ధ్యాన శాస్త్రాన్ని బోధించవలె ! పిల్లలను ఇంటెంట్ బాల్స్ గా, సంకల్పానికి ప్రతిమూర్తులుగా తీర్చిదిద్దవలె ! మై డియర్ ఫ్రెండ్స్ ! " ఇదంతా ఎలా సంభవం ? " అంటే ఈ యొక్క ధ్యాన శాస్త్రం ... ఈ యొక్క ఆలోచనా తరంగాల శాస్త్రం ... దీనిని విస్తారంగా అధ్యయనం చేయించవలె !

## " సకారాత్మక ఆలోచనలు "

మన మనస్సులో సకారాత్మక ఆలోచనా తరంగాలు ఎప్పుడూ సుప్రతిష్ఠమై ఉండాలి ! మనస్సులో ఏవో ఒక రీతి తరంగాలు ఎప్పుడూ ఉంటాయి . " ఎలాంటి ఆలోచనా తరంగాలు వుండాలి ? " ... ఎప్పుడూ సకారాత్మక ఆలోచనా తరంగాలు ఉండాలి ! నకారాత్మకత ఆలోచనా తరంగాలు ససేమిరా ఉండరాదు !

ఇవన్నీ సాధించాలంటే మరి ధ్యానం తప్పనిసరి ! మనస్సును ఎంత శూన్యం గా ఉంచుకుంటే మనస్సు యొక్క శక్తి అంత ఉధృతం

మై డియర్ ఫ్రెండ్స్ ! మై డియర్ మాస్టర్స్ ! మై డియర్ గాడ్స్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ! ధ్యాస శాస్త్రం , ఇంటెంట్ శాస్త్రం , థాట్ పవర్ , మనో వైజ్ఞానిక శాస్త్రం అంటే ఇదే ! ఆధ్యాత్మిక శాస్త్రం అన్నా ఇదే !

మనో వైజ్ఞానిక శాస్త్రానికి ధ్యానం అన్నదానిని జత పరిస్తే అదే ఆధ్యాత్మిక శాస్త్రం అవుతుంది ! ఆధ్యాత్మిక శాస్త్రం నుండి ధ్యాన శాస్త్రం అన్న దాన్ని ప్రక్కన పెడితే , అదే మనోవైజ్ఞానిక శాస్త్రం అవుతుంది . మై డియర్ ఫ్రెండ్స్ ! మై డియర్ మాస్టర్స్ ! మై డియర్ గాడ్స్ ! మనం మౌలికంగా ఆధ్యాత్మిక శాస్త్రజ్ఞులమైతే మరి అందులోనే మనో వైజ్ఞానికత అన్నది ఇమిడి ఉంటుంది . కేవలం మనో వైజ్ఞానికత అన్నదానిలో ఆధ్యాత్మికత అన్నది ఇసుమంతైనా లేదు . కనుక పిరమిడ్ ఆధ్యాత్మిక శాస్త్రజ్ఞులకూ , విశాల హృదయులైన పిరమిడ్ మాస్టర్లకూ వేరే మనో వైజ్ఞానిక శాస్త్రం లేదు ! ఆత్మ శాస్త్రం , ధ్యాన శాస్త్రాలకు అనుబంధమైనదే మనోవైజ్ఞానిక శాస్త్రం .

ఆధ్యాత్మిక శాస్త్రం , ధ్యాన శాస్త్రం తెలియని వాళ్ళ కోసమే . ఈ రోజు ఈ యొక్క సంకల్పశక్తి గురించి ఈ యొక్క " ధ్యాస శాస్త్రం " గురించి విశదీకరించవలసిన అవసరం ఏర్పడింది ! పిరమిడ్ మాస్టర్లకు ఈ అవసరం లేనేలేదు . పిరమిడ్ మాస్టర్లు అందరికీ , ఆధ్యాత్మిక శాస్త్రజ్ఞులు అందరికీ , ధ్యాన శాస్త్రజ్ఞులందరికీ పిరమిడ్ మాస్టర్ల తరఫున ప్రణామములు .

\- పత్రీజీ

